## క్లుప్తంగా

### పీఆర్సీ కమిటీని ప్రకటించాలి



నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమిటీని ప్రకటించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ భవనంలో ఆదివారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతుందన్నారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల బదిలీలు, పదోన్నతుల సమస్యను పరిష్కరించాలన్నారు. నాయకులు ధర్మేందర్, శ్రీనివాస్, రమేష్, అఫ్జల్‌బేగ్ బాలచంద్రం, వెంకటేశ్వర్, గంగకిషన్ పాల్గొన్నారు.

### జిల్లాల విభజనలో బోధన్‌కు అన్యాయం



బోధన్: రాష్ట్రంలో జిల్లాలు, రెవెన్యూ డివిజన్‌ల విభజన ప్రక్రియ సమయంలో ప్రాచీన చరిత్ర, విశిష్టతలు కలిగి ఉన్న బోధన్‌ను పాలకులు విస్మరించడం వల్ల అన్యాయం జరిగిందని న్యాయవాదులు అన్నారు. ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు అన్ని విధాలా అర్హతలు ఉన్నాయని పేర్కొన్నారు. బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు ఆదివారం నాటికి 63వ రోజుకు చేరాయి. దీక్షల్లో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.గంగారెడ్డి, న్యాయవాది అర్జున్ రాండర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు వెంకటేష్‌లు కూర్చున్నారు. సీనియర్ న్యాయవాది సీహెచ్‌వీ హన్మంత్‌రావు దీక్షలు ప్రారంభించారు.

### అంకాపూర్‌ను సందర్శించిన మహబూబ్‌నగర్ రైతులు



పెర్కిట్(ఆర్మూర్): అంకాపూర్ గ్రామాన్ని మహబూబ్ నగర్ జిల్లా రైతులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మచ్చర్ల పూజిత కిశోర్ రెడ్డి, సీనియర్ రైతు కేకే భాజన్నతో సమావేశమై వ్యవసాయంలో అంకాపూర్ రైతులు అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు అంకాపూర్‌లో సాగవుతున్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహబూబ్ నగర్ జిల్లా రైతులు శ్రీనివాసులు, రాఘవేందర్, వెంకటేష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

### ధర్నాకు తరలి రావాలి



బోధన్: ఆదివాసీలు, గిరిజనులు, దళితులు, ఇతర పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలనే డిమాండ్‌తో ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన ధర్నాకు తరలి రావాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రతినిధి పడాల శంకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం సాలూర మండలం తగ్గెలిలో నిర్వహించిన సంఘ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం తెచ్చిన 2022 అటవీ నియమాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భూములకు హక్కు పత్రాలు ఇచ్చే విషయంలో చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. నాయకులు చింతం గంగయ్య, లాలయ్య, గంగారాం, దేవేందర్, నాగయ్యలు పాల్గొన్నారు.

### షర్మిల అరెస్టు అన్యాయం

బోధన్: వైఎస్ఆర్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలను మహబూబాబాద్‌లో పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ బోధన్ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ గౌతం ప్రసాద్ ఆదివారం అన్నారు. షర్మిలను వెంటనే విడుదల చేసి పాదయాత్ర యథావిధిగా కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. షర్మిలను తిట్టిన అక్కడి ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను వదిలేసి షర్మిలను అరెస్ట్ చేయడం అన్యాయన్నారు. హామీలను నెరవేర్చాలని అడుగుతున్న షర్మిలను వేధించడం సరికాదన్నారు.

### గోమాతకు అంత్యక్రియలు

ఎడపల్లి : మంగల్‌పాడ్ గ్రామ హనుమాన్ ఆలయానికి చెందిన గోమాత ఆదివారం మృతి చెందింది. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు గోమాత అంత్యక్రియలను నిర్వహించారు.





నిజామాబాద్‌లో బైక్ ర్యాలీలో పాల్గొన్న ధర్పల్లి జెడ్పీటీసీ జగన్.. ఆర్ఆర్ చౌరస్తాలో శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్‌గుప్తా

# ఘనంగా శివాజీ జయంతి

- పలు గ్రామాల్లో ర్యాలీల నిర్వహణ
- పలు చోట్ల శివాజీ విగ్రహాల ఆవిష్కరణ

నిజామాబాద్ సిటీ: భరత జాతి గర్వించదగ్గ వీర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ అని పలువురు హిందూసంఘాల నేతలు, వక్తలు పేర్కొన్నారు. నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో ఆదివారం శివాజీ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ మండలం బోర్గాం(పీ) చౌరస్తాలో శివాజీ విగ్రహానికి ధర్పల్లి జెడ్పీటీసీ జగన్, హిందూ సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. బోర్గాం చౌరస్తాలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మోపాల్ మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక యువకులు, హిందూ సంఘాల నేతలు శివాజీ జయంతి సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు. సింగంపల్లి గ్రామంలో శివాజీ విగ్రహాన్ని స్వామి విశాఖ తీర్థ రామకృష్ణ తపోవనం ఆవిష్కరించారు. సిర్‌పూర్‌లో జరిగిన శివాజీ జయంతి వేడుకల్లో ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలంలోని అన్ని గ్రామాల్లో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ర్పించారు. అర్గుల్‌లో దాత భాస్కర్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

తెయూ(డిచ్‌పల్లి): తెయూ క్యాంపస్‌లో పీడీఎస్‌యూ, ఏఎస్ఏ, ఎస్ఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

డిచ్‌పల్లి/సిరికొండ/ధర్పల్లి: డిచ్‌పల్లి మండలంలోని దూస్‌గాం గ్రామంలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించారు. ధర్పల్లి, సిరికొండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు, హిందూ సంఘాల నేతలు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, శివాళులు అర్పించారు. అలాగే పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు.

**ఛత్రపతి మార్గంలో ముందుకు సాగాలి..**

నిజామాబాద్‌నాగారం: ప్రతి పౌరుడు దేశం కోసం ఛత్రపతి శివాజీ మహరాజ్ స్ఫూర్తితో పోరాడాలని.. ఆయన చూపిన మార్గంలో యువత ముందుకు సాగాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. నగరంలోని ఆర్ఆర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన శివాజీ మహరాజ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బంగారు భవిష్యత్తు కోసం యువత సన్మార్గంలో ముందుకు వెళ్లాలన్నారు. అంతకుముందు గౌతమ్ నగర్‌లో ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆదర్శ్ నగర్ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి పులా మాల వేసి నివాళులర్పించారు. దుబ్బా చౌరస్తాలో శివాజీ జయంతిలో పాల్గొన్నారు.



ధర్పల్లిలో..



సాంపల్లి గ్రామంలో..



సిరికొండలో ర్యాలీలో పాల్గొన్న యువకులు



మోపాల్‌లో నివాళులు అర్పిస్తున్న నాయకులు



నగరంలోని గంజ్ చౌరస్తాలో..



డిచ్‌పల్లి మండలం దూస్‌గాం గ్రామంలో..



కలిగోట్ గ్రామంలో..



నిజామాబాద్‌లో..



నగరంలో శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు



అర్గుల్ గ్రామంలో..



ధర్పల్లి మండల కేంద్రంలో..

# శివాలయాల్లో ప్రత్యేక పూజలు





లొంకలో ఆలయం వద్ద భక్తుల సందడి.. జర్నలిస్టు కాలనీలో పూజలు నిర్వహిస్తున్న జెడ్పీటీసీ జగన్

మోపాల్(నిజామాబాద్‌రూరల్)/నిజామాబాద్ సిటీ/ఇందల్వాయి/జక్రాన్‌పల్లి(నిజామాబాద్‌రూరల్)/డిచ్‌పల్లి/సిరికొండ: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో గల శివాలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శివరాత్రి వేడుకల్లో భాగంగా పలు ఆలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానాలు ఏర్పాటు చేశారు. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు శివాలయాల్లో ఉపవాస దీక్షలు విరమించారు.. మల్లారం గుట్టపై పిట్ల కృష్ణ మహరాజ్ శివనామ జపం చేసి ఆదివారం వేకుమజామున భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈసందర్భంగా భక్తులతో గుట్ట కిటకిటలాడింది. శనివారం రాత్రి జాగరణలో భాగంగా భజన మండలిల ఆధ్వర్యంలో భజనలు నిర్వహించారు. డిచ్‌పల్లి మండలంలోని టీఎస్ఎస్‌పీ ఏడవ బెటాలియన్ వద్ద గల శివాలయంలో కమాండెంట్ సత్యశ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులు అన్నదానం ఏర్పాటు చేశారు. సిరికొండ మండలంలోని లొంక రామలింగేశ్వరుడి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కోనేరులో స్నానాలు ఆచరించి ఇసుక లింగంను దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన జాతరలో భక్తులతో సందడి నెలకొంది.



ఏడో బెటాలియన్ శివాలయం వద్ద..



మోపాల్ మండల కేంద్రంలో..



డిచ్‌పల్లిలోని కాశీ విశ్వనాథ ఆలయం వద్ద భక్తుల క్యూ



కలిగోట్‌లో శివరాత్రి జాతరలో పాల్గొన్న భక్తులు



మల్లారంలో భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు



గన్నారం మండల కేంద్రంలో..

### 26నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని గంగాస్థాన్ ఫేస్–2 ఉత్తర తిరుపతి క్షేత్రంలో ఈ నెల 26 నుంచి వచ్చే నెలా మార్చి 3వరకు శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయం కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2న శ్రీనివాస కళ్యాణం, రథోత్సవం, 3న స్వామి వారికి చక్రస్నానం నిర్వహిస్తామన్నారు. అలాగే భక్తులకు మధ్యాహ్నం, రాత్రి అన్నదానం ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**బంగారం ధరలు (10గ్రాములు)**

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 57,850 | వెండి (కిలో) | 69,400 |
| 22 క్యారెట్స్ | 53,326 | – నిజామాబాద్ బిజినెస్ | |

**కూరగాయల ధరలు (రూ.)**

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 16 | 25 | క్యాప్సికం | 35 | 50 |
| బెండకాయ | 50 | 80 | గాజరుగడ్డ | 20 | 40 |
| బీరకాయ | 50 | 60 | పచ్చిమిర్చి | 25 | 40 |
| దొండకాయ | 30 | 50 | దోసకాయ | 20 | 40 |
| బీర్నీసుకాయ | 25 | 50 | ఆలుగడ్డ | 20 | 40 |
| కాకరకాయ | 35 | 50 | గోబిగడ్డ | 10 | 20 |
| వంకాయ | 15 | 30 | గోబిపువ్వు | 20 | 40 |
| పాలకూర | 15 | 30 | బీట్‌రూట్ | 20 | 40 |
| మెంతికూర | 15 | 30 | గోరు చిక్కుడు | 50 | 70 |
| కొత్తిమీర | 20 | 40 | చిక్కుడుకాయ | 25 | 50 |
| పుదీనా | 40 | 60 | | | |

– ఇందూరు

**మాంసం ధరలు (రూ.)**

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్సిడ్ | 220 |
| | | లైవ్ | 180 |
| స్కిన్‌లెస్ | 260 | మటన్ | 750 |

### కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామంలో కమ్యూనిటి హాల్స్ నిర్మాణాలకు రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రూ. 10 లక్షలు ఎస్‌డీఎఫ్(స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్) నిధులు మంజూరు చేశారు. ఈసందర్భంగా రూరల్ ఎమ్మెల్యే ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంబంధిత నాయకులకు ఎస్‌డీఎఫ్ ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఎంపీటీసీ అంకల గంగాధర్, సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్, నాయకులు గోపాల్‌రెడ్డి, రజక సంఘ నాయకులు పోశెట్టి, శివయ్య, శేఖర్, భాస్కర్, ఎస్సీమాల సంఘం నాయకులు పొశెట్టి, లింగం, వార్డు సభ్యులు సాయమ్మ, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

### చేనేత హస్తకళ ప్రదర్శన ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నగరంలోని వినాయక్‌నగర్ మున్నూరుకాపు కల్యాణ మండపంలో ఆదివారం చేనేత హస్తకళ ప్రదర్శన, అమ్మకాలు ప్రారంభమయ్యాయి. శ్రీకళాజ్యోతి హ్యాండీక్రాఫ్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను మేయర్ దండూ నీతూకిరణ్ ప్రారంభించారు. ఈనెలా 28 వరకు ప్రదర్శన, అమ్మకాలు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్పొరేటర్ సాయివర్ధన్, సొసైటీ అధ్యక్షుడు బాలయ్య, కార్యదర్శి పసులేటి వెంకయ్య పాల్గొన్నారు.

### ముదక్‌పల్లిలో వైద్య శిబిరం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని ముదక్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఆదివారం సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిష్కల్ న్యూరో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు నిష్కల్ ప్రభుబూర్జీ, చతుర నిష్కల్ పలువురు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ రాగుల సుజాత, ఉప సర్పంచ్ సాంబయ్య, హెచ్ఎం పోశన్న, నాయకులు సంగ్యా నాయక్, సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు రాజేంద్రకుమార్, వినోద్, అలెక్స్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

**వెండితెర** తెలుగు/హిందీ/ఇంగ్లీష్





**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

స్క్రీన్–1– సార్– 10.30,1.30,4.30,7.30 10.20

స్క్రీన్–2– షెహజాద్ –(హిందీ)–10.40, 4.40,7.40
ఓ అంటవా మావో–1.30
అంటమన్ అయిడ్ దే వే –10.40

స్క్రీన్–3– అంటమన్ అయిడ్ దే వే –10.40 ,4.40
వినరో భాగ్యము విష్ణు కథ–1.30,7.40,10.30

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

స్క్రీన్–1– అంటమన్ అయిడ్ దే వే–3డీ– 10.50, 1.40, 4.50,7.40,10.30

స్క్రీన్–2 – సార్–10.10,4.00,7.00,10.00
రైటర్ పద్మభూషణ్–1.20

స్క్రీన్–3– షెహజాద్ –(హిందీ)– 10.00,4.10,7.20,10.30

స్క్రీన్–4– వినరో భాగ్యము విష్ణు కథ –10.15, 4.30,10.45
పఠాన్ –(హిందీ)–1.15 7.30

| | |
|---|---|
| దేవి | సార్ |
| నటరాజ్ | అంటమెన్(తెలుగు) |
| లలితామహల్ | వాల్తేరు వీరయ్య |
| శ్రీదేవి | దేశం కోసం |
| విజయ్ | వినరో భాగ్యము విష్ణు కథ |

# ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై హత్యకుట్ర సరికాదు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నిజామాబాద్‌నాగారం: ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై హత్యకు కుట్ర చేయడం సరికాదని బీఆర్ఎస్ ఆర్మూర్ యువజన నాయకుడు అభిలాష్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడారు. కుట్ర వెనుక అసలు సూత్రధారులు ఎవరున్నారు? ఎవరు చేయిస్తున్నారు? ఎందుకు చేయిస్తున్నారు? వారి పేర్లతో సహా అతి త్వరలో నిజానిజాలు బయటకు వస్తాయన్నారు. ఇలాంటి కుట్రలకు పాల్పడితే సహించబోమన్నారు. నాయకులు సురేష్, వినోద్, రజనీకాంత్, వేణు, రమేష్, గంగాధర్ పాల్గొన్నారు.

### రెంజల్ ఏఎస్సైగా బాబూరావ్



రెంజల్(బోధన్): రెంజల్ ఏఎస్సైగా బాబూరావ్ బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన లక్ష్మీనారాయణ నిజామాబాద్‌లోని 3వ టౌన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వచ్చిన బాబూరావ్ ఆదివారం బాధ్యతలు తీసుకున్నారు. లక్ష్మీనారాయణను ఎస్సై సాయన్నతో పాటు సిబ్బంది సన్మానించారు.

### సమాజానికి సైకాలజిస్టులు అవసరం





మాట్లాడుతున్న సైకాలజిస్ట్ అసోసియేషన్ సభ్యులు

నిజామాబాద్ సిటీ: నేటి సమాజంలో పెరిగిపోతున్న విపరీత ధోరణులను తగ్గించేందుకు సైకాలజిస్టులు తమవంతు కృషి చేయాలని, సైకాలజిస్టుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వంగ శ్రీహరి, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని సైకాలజిస్ట్ అసోసియేషన్ భవనంలో ఆదివారం వారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక శక్తివంతమైన సంఘాన్ని బలోపేతం చేసేందుకు ఈ నెల 28వరకు అసోసియేషన్ సభ్యత్వ నమోదు చేయాలన్నారు. సభ్యత్వం పొందడానికి ఆసక్తి గల సైకాలజిస్ట్‌లు, ఎంఎస్సీ సైకాలజీ చదువుతున్న వారు 9849230134, 9948297332 నంబర్లను సంప్రదించాలని కోరారు. అసోసియేషన్ నాయకులు వెంకటేశ్వర్‌రావు, నరేందర్, డాక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.